# శ్రీ ఆశారామాయణ్

**గురుచరణ రజం తలనిడి, మదిలో రూపు తలంచి |**

**శ్రీ ఆశారామాయణ్** కథను, నే( తెలిపెద **వేదాంతసారం ॥**

**ధర్మకామార్థ మోక్షాల నిచ్చు, రోగశోకముల మాన్పు |**

**భక్తితో స్మరించువారికి, ముక్తినొసగు శీఘ్రం ॥**

భారత సింధూ నదీమ తీరం, నవాబు జిల్లాలో ఊరు బెరాణి |

ఉండేవారొక సేఠు గుణవంతుడు, పేరు థావుమల్ సిరూ మలానీ ॥

అదుపాజ్ఞల్లో ఉండే సాధ్వీ, పతీపరాయణ పేరు మహంగీబా |

పందొమ్మిది తొంబై నాలుగు చైత్రం, ఆరున ఆసుమల్ అవతరించెను ॥

అమ్మ మనస్సున పొంగె సుఖసంద్రం, వాకిట నిలిచెను ఒక వ్యాపారి |

అతడు తెచ్చెనతి సుందర ఊయల, అది గని తండ్రి మనసు పులకించె ॥

అంతా చకితులె ఈశ్వరమాయకు, తగిన సమయమున కెలా వచ్చెనని |

ఈశ్వర లీల ఇది ఎంతో గొప్పది, బాలకుడెవరో మహాత్ముడని ॥

**హరి ఓం హరి ఓం హరి ఓం హరి ఓం హరి ఓం హరి ఓం హరి ఓం హరి ఓం**

**సంతు సేవ మరి శ్రుతి శ్రవణం, మాత,పిత ఉపకారం |**

**ధర్మపురుషుడెవరో జనించె, పుణ్య ఫలంబది ఎంతో ॥**

బాలుని మోము అతి సుందరము, పుట్టుకతోనే చూపెనద్భుతము |

సమాజమందొక నమ్మకముండెను, ప్రచారమందిన నానుడి ఉండెను ॥

ముగ్గురు అక్కల మాటున పుట్టే, పుత్రుడు త్రేఖణు డనబడతాడు |

అశుభుడు అమంగళ కరుడని, భారి దరిద్రత తెస్తాడతడని ॥

అయింది మాత్రం అందుకు భిన్నం, ఇంటికి లక్ష్మియె వచ్చినట్లుగ |

ముల్లోకంబుల గద్దెలు కదలగ, కుబేరుడే భండారము తెరువగ |

పేరు ప్రతిష్టలు ఇంకను పెంచెను, అందరి మనమున శాంతి నింపె ||

**హరి ఓం హరి ఓం హరి ఓం హరి ఓం హరి ఓం హరి ఓం హరి ఓం హరి ఓం**

**తేజోమయుడగు బాలునితో, పెరిగెనెంతొ ఆనందం |**

**శీలశాంతుల ఆత్మధనం, చెయ్యసాగె విస్తారం ||**

ఒక్కనాడు థావూమల్ ఇంటికి, కులగురు పరశురాముడు వచ్చెను |

ఒకింత చూసెను బాలుని మోమును, సునాయాసముగ ఇలాగ పలికెను ||

కాడీ బాలుడు సామాన్యుడని, దైవిక లక్షణ తేజస్వి యని |

నేత్రములందున సాత్త్విక భావం, ఈతడి చేతల విలక్షణత్వం ||

అవుతాడితడొక మహాసాధువు, తరింపజేస్తాడితడందరినీ |

గురువు పలికిన భవిష్యవాణికి, గద్గదుడాయెను సిరూమలానీ |

మాతయు తనయుని నుదుట ముద్దిడె, బాలుని ఎత్తుకు మురిసిరందరు ॥

**హరి ఓం హరి ఓం హరి ఓం హరి ఓం హరి ఓం హరి ఓం హరి ఓం హరి ఓం**

**జ్ఞాని వైరాగి ఎవ్వరో మీ, ఇంట జనించెను చూడు |**

**పూర్వపు యోగి ఎవ్వరో మీ, పుత్రుండాయెను నేడు ॥**

**పావన మాయెను మీ కులం, తల్లీ నీ ఒడి ధన్యం |**

**అమరం అగునిక మీ నామం, పురుషార్థాల్ సంపూర్ణం ॥**

నలభై ఏడున దేశ విభజనం, సింధులో విడిచిరి భూపశు ధనముల |

భారత అహమదబాదుకు చేరిరి, మణీ నగరులో విద్యాభ్యాసం ॥

బహు విలక్షణం జ్ఞాపక శక్తి, ఆసుమల్‌కు గల ఆశుయుక్తి |

సూక్ష్మబుద్ధి ఏకాగ్రత నమ్రత, కార్యశీఘ్రత సహనశీలత ॥

ఆసుమల్ ప్రసన్నముఖుడెపుడు, ఉపాధ్యాయులు స్మితముఖుడనేరు|

వెన్న మిశ్రీ మరి మరి ఇస్తూ, తల్లి నేర్పేది ధ్యానం పూజ ॥

ధ్యానంలో రుచి ఎపుడు కలిగెనో, జలాన్ని వీడని మీనం వోలెను ॥

బ్రహ్మ విద్యకు యుక్తుడాయెను, ముక్తినిచ్చేదె అసలు విద్యయని |

ఎంతోసేపు పాదములొత్తును, తండ్రి దీవెనలు నిండుగ పొందు ॥

**హరి ఓం హరి ఓం హరి ఓం హరి ఓం హరి ఓం హరి ఓం హరి ఓం హరి ఓం**

**సదా కుమారా జగత్తులో, పేరు నిలుచు నీది |**

**కోరికలన్నీ అందరికీ, నీ వలనసె తీరు ॥**

తలపై తండ్రి నీడ తొలగెను, అప్పుడె మాయ వలను పన్నెను |

అన్నయ్యాయెను చండశాసనుడు, తల్లి ప్రయత్నం వ్యర్థ మాయెను ॥

వెళ్ళె సిద్ధపూర్ సాధన కోసం, కృష్ణుని ముంగిట కన్నీట తడిసె |

మైత్రితో కొలిచెను సేవకుడప్పుడు, గోవింద మాధవుడంతట మెచ్చెను ||

ఒకనాడెవరో తల్లి వచ్చెను, పుత్ర దు:ఖాన ఉన్మాననెను |

ఖూని కేసులో ఇరువురు పుత్రులు, జైలు పాలైరి కాపాడమనెను ||

అసుమల్ అనె మంచే జరుగును, నిరపరాధులు విడుదలౌదురని |

పుత్రులు ఇంటికి తిరిగి చేరగా, ఆమె అతని పాదాల వ్రాలె ||

**హరి ఓం హరి ఓం హరి ఓం హరి ఓం హరి ఓం హరి ఓం హరి ఓం హరి ఓం**

**అసుమల్లుకు ధృఢమయ్యె అలౌకికమౌ ప్రభావం |**

**వాక్ సిద్ధి శక్తికి, అయింది ప్రాదుర్భావం ॥**

సిద్ధపురంలో మూడేండ్లు గడిపెను, అహమదబాదుకు మరలి వచ్చెను |

లక్ష్మీ నర్తనం మొదలవసాగెను, అన్న మనస్సున మార్పు తెచ్చెను ॥

సినిమా అంటే అతడికి పడదు, కాదని తెస్తే రోదిస్తు పోవు |

ఏ అమ్మయితే ధ్యానం నేర్పెనో, ఆ తల్లికిపుడు చింత కలిగెను ||

అమ్మ కోరేది ఆతని పెళ్ళి, ఆసుమల్లుకు మనసు వైరాగి ॥

అయినా అందరు వొత్తిడి తెచ్చిరి, వెంటనె చేసిరి పెళ్ళి నిశ్చయం ||

పెళ్ళికి మనస్సు మొగ్గు చూపగా, ఆసుమలప్పుడు  పారిపోయెను ॥

వెదికి వెదికి వేసారి పోయిరి, దొరికె బరూచిలో అశోకాశ్రమం ||

ఎంతో కృషితో తెలిసెను మార్గం, ప్రతిష్ఠ కోసం తప్పదాయెనిక |

ఇంటికి తెచ్చిరి నచ్చజెప్పిరి, ఊరేగింపుతో ఆదిపుర్ చేరిరి ||

వివాహమైనను గట్టి మనస్సుతో, భక్తుడు భార్యకు తెలియజెప్పెను |

ఎప్పుడు కలుగునొ సాక్షాత్కారం, అప్పుడె జరుగును మన సంసారం |

ఆత్మకాయములు కలిసున్నట్లు, వైరాగ్య మాయలుగ మనముందాం ||

**హరి ఓం హరి ఓం హరి ఓం హరి ఓం  హరి ఓం హరి ఓం హరి ఓం హరి ఓం**

**నశించువాడను కానని, సచ్చిదానందం నేనని |**

**జీవింపసాగెను ఆ స్థితిలో, పొందుచు పరమానందం ॥**

మూల గ్రంథముల అధ్యయనానికి, సంస్కృత భాషయె తగిన సేతువని |

సంస్కృత  భాషను అభ్యసించెను, సాధనా  గతిని ఇంకను పెంచెను ॥

ఒక్క శ్లోకము మదిలో నిలిచెను, నిదురించిన వైరాగ్యము లేచెను |

ఆశ తొలగి నైరాశ్యము కలిగెతె, ఆతడి విద్యలు పూర్తయినటులే ॥

లక్ష్మీదేవికి తెలియజెప్పెను, ఈశ్వర ప్రాప్తియె ధ్యేయం అనెను |

ఇపుడె ఇలు వీడి వెళ్ళెద ననెను, లక్ష్యము సాధించి వచ్చెద ననెను ॥

కేదారనాథుని దర్శనమందెను, గురువును వెదుకుచు ముందుకు సాగెను |

చేరెను కృష్ణుని మధుర క్షేత్రమును, బృందావని పూపొదల వీధులను |

కృష్ణుడె మనమును అటు మర లించెను, నైనితాలుకై పయనము సాగెను ॥

అచ్చట శ్రోత్రియ బ్రహ్మనైష్ఠికుడు, స్వామీ లీలాషాహు ప్రతిష్టుడు |

లోన వెన్న పైకేమో కఠినం, నిర్వికల్పుడగు తెల్లకాగితం |

పూర్ణ స్వతంత్రుడు పరమ ఉపకారి, బ్రహ్మస్థితిని ఆత్మ సాక్షాత్కారి ||

**హరి ఓం, హరి ఓం, హరి ఓం, హరి ఓం హరి ఓం, హరి ఓం, హరి ఓం, హరి ఓం**

**ఈశ్వర కృపతోనే గురువు, గురువు లేక లేదు జ్ఞానం |**

**జ్ఞానం లేకను ఆత్మయె లేదు, ఘోషించు వేద పురాణాల్ ॥**

ఎరుక కోసమై సాధకుని స్థితి, డెబ్బది దినముల పరీక్ష సాగెను |

కంచనమును అగ్నిలో కాల్చెను, గురువు ఆసుమల్లును పిలిపించెను ॥

గృహస్థునిగ నీ కర్మలు చేయుము, ధ్యాన భజన గృహమందే చేయుము |

ఆజ్ఞను దాల్చి ఇంటికి వచ్చెను, పక్షములోనే మోటికోరల్ చేరెను ॥

నర్మద తటిపై ధ్యానం నిలిపెను, సంత్ లాల్ జీ హర్షితుడాయెను |

భగవద్ భక్తికి ముగ్ధుడాయెను, దత్తకుటీరుకు తోడ్కొనివెళ్ళెను|| (ముగ్ధుడాయెను)

పొంగి పొరలెను ప్రభువులో ప్రేమ, అనుష్ఠానము నలుబది దినములు |

అరిషడ్వర్గములంత మాయెను, బ్రహ్మ నిష్ఠతయె సహజమాయెను ॥

శుభాశుభాలు సమం రుదనం-గానం, ఉష్ణం శీతం మానావమానం |

ఆకలి దప్పికలందును తృప్తియె, మహల్ కుటీరం ఆశ నిరాశలు |

భక్తీ యోగ జ్ఞాన అభ్యాసికి, సమానమయె మగహర్ మరి కాశి ||

**హరి ఓం, హరి ఓం, హరి ఓం, హరి ఓం,  హరి ఓం, హరి ఓం, హరి ఓం, హరి ఓం**

**భావన తోనె ఈశుడు, కాదు స్వర్ణ శిల్పాదులు |**

**సత్‌చిత్ ఆనందరూపుడు, వ్యాపకుడు భగవానుడు||**

**బ్రహ్మ ఈశ్వర జనార్ధన, శారద శేషు గణేశులు |**

**నిరాకార సాకారులు, కలడంతటను భవేశుడు ॥**

ఆయె నాసుమల్ బ్రహ్మాభ్యాసి, ఎన్నో జన్మల సారం తెలిసి |

దూరమాయెను ఆధి వ్యాధి, సిద్ధి కలిగెను సహజ సమాధికి ॥

ఒకరెయి నది తటి మనమును దోచె, జోరున వర్షం ఆరంభమాయె |

మూసిన తలుపులు వరండా ఖాళి, అచటే కూర్చొనె సమాధి స్థితిని ॥

చూశారెవరో చోరుడనుకొని, కర్రలు కత్తులు బల్లేలు తెచ్చిరి |

ఉరుకుల పరుగుల హోరెత్తెను, భగ్నమాయెనిక ధ్యానం సమాధి ॥

చెదిరిన కురులతో లేచె సాధకుడు, రాగ ద్వేషాల  కెంతొ అతీతుడు |

సరళ స్వభావులు సాధువని తలచిరి, హంతుకులేమొ యముడని తలచిరి ॥

భైరవుగాంచి భీతిల్లిరి దుష్టులు, పహిల్వానులు మల్లుడని చూసిరి |

కామికులేమో ప్రియుడని తలచిరి, సాధువులేమో నమస్కరించిరి ॥

**హరి ఓం, హరి ఓం, హరి ఓం, హరి ఓం,  హరి ఓం, హరి ఓం, హరి ఓం, హరి ఓం**

**ఏక దృష్టి సారించియే, కదిలె సశాంత గంభీరం |**

**ఆయుధ ధారుల గుంపును, చీల్చుకు నడిచె ససహజం ॥**

ధర్మప్రవర్తిని తల్లి వచ్చెను, తోడుగ పత్నీ లక్ష్మీ దేవియును |

ఇరువురు నేడ్చిరి భోరుభోరుమని, వారిని చూసి కరుణయే ఏడ్చెను ॥

సంత్ లాల్ జీ హృదయము కరిగెను, చూసిన ప్రజ కన్నీట మునిగెను |

అన్నారందరు ఇంటికెళ్ళుమని, ఆసూమల్ అనె 'అన్నలార' అని ॥

నలువది దినములు పూర్తికానిదే, అసంపూర్తి నా అనుస్థానమని|

ఆసుమల్లుది తీవ్ర తితిక్ష, తల్లియు భార్యయు నిరీక్షించిరి ॥

ఏ రోజున ఆ ఊరు విడిచెనో, వెక్కి వెక్కి రోదించిరందరూ |

అహమదబాదుకు పయనమాయెను, మియాగావ్ పై పయనము సాగెను ॥

గురువు కోసమే ముంబయి చేరెను లీలాషాహ్‌జీ దర్శన మాయెను |

పరమపిత తన పుత్రుని చూసెను, సూర్యుడె ఆ ఘట జలాన్ని చూసెను ||

ఘటం పగల జలం జలాన కలిసెను, జలప్రకాశమే నింగిని నిండెను |

నిజస్వరూపపు జ్ఞానము నిచ్చెను, బ్రహ్మానందమయె రెండున్నర రోజులు ||

**హరి ఓం, హరి ఓం, హరి ఓం, హరి ఓం, హరి ఓం, హరి ఓం, హరి ఓం, హరి ఓం**

**ఆశ్వయుజ శుద్ధ రెండున రెండువేల ఇరవయ్యొకటిన |**

**మధ్యాహ్నం రెండున్నరకు, ఈశుడు కలిసెను ఈశుని ॥**

**దేహమంత ఇక మిథ్యయే, జగతి అయ్యె నిస్సారం |**

**అయ్యెనప్పుడే ఆత్మతో, అతడికి సాక్షాత్కారం ॥**

పరమ స్వతంత్రు పురుషు దర్శించెను, జీవమె శివునిగ మారిపోయెను |

నే నెరిగితిని శాంత నిరంజను, బంధింపదు ఏ బంధమునన్నిక ॥

ఈ జగమంతా నశ్వరమేయని, నాశములేని శాశ్వతడనేనెయని |

కనులు రెండైన దృష్టి ఒక్కటే, లఘు గురువులలో ఉన్న దొక్కడే ॥

అంతట ఒక్కడె ఎవరికి తెలుపను, సర్వవ్యాప్తుడెటు వచ్చునొ పోవునొ |

అనంత శక్తుడు అతడవినాశీ, రిద్ధిసిద్ధులు అతడికి దాసులు |

కేవలము సంకల్పం చాలును, శవము సైతము బ్రతికి లేచు ॥

**హరి ఓం, హరి ఓం, హరి ఓం, హరి ఓం,  హరి ఓం, హరి ఓం, హరి ఓం, హరి ఓం**

**బ్రహ్మస్థితినే పొందితే, ఇక మిగిలిందేముంటుంది |**

**మోహం మోసం చెయ్యదిక, ఏ మాత్రం కోరిక లేదిక ॥**

**పూర్ణ గురువు కృప లభియించె, సంపూర్ణమగు గురుజ్ఞానం |**

**ఆసూమల్లే ఆయెనిక, సాయీ ఆశారామ్ ॥**

జాగృత స్వప్న సుషుప్తులలోను, బ్రహ్మానందము నానందించును |

తినుచు త్రాగుచు మౌనము మాటల, బ్రహ్మానందపు టంచుల దేలును ॥

గృహస్థాశ్రమం గురు ఆదేశం, గృహస్థ సాధువై చెయ్యుపదేశం |

గురువు ఇచ్చిన నిండు దీవెనతో, గుజరాత్ డీసా గ్రామము చేరెను ॥

చనిన గోవుకు ప్రాణము పోసెను, మహిమను లోకులు గుర్తించి రిక |

వాకిటిలో నారాయణ హరియని, ఒక్కొక్కప్పుడు భిక్షకు వచ్చును ॥

నాటి నుండి సత్ సంగము చేయును, ఆర్తులందరూ శాంతి పొందుదురు |

వచ్చిన వారి నుద్ధరణ చేసెను, భక్తులెందరినో తరింపజేసెను |

మరణాసన్నుల మనుగడ నిల్పెను, మద్యమాంస వ్యసనముల మాన్పె ||

**హరి ఓం, హరి ఓం, హరి ఓం, హరి ఓం,  హరి ఓం, హరి ఓం, హరి ఓం, హరి ఓం**

**ఒకనాడు మనసు విసిగింప, వెళ్ళెను డీసాను వీడి |**

**పారవశ్యమున ఆ ఫకీరు, ఆ పర్ణశాల విడిచి ||**

ఆతడు నారేశ్వరమును చేరెను, నర్మద తీరము వరకు వెళ్ళెను |

మందిరానికి మైళ్ళ దూరమున, ఘోరాటవిని మధ్యకు చేరెను ||

పెనుమాని కింద రాతిపై కూర్చొనె, ధ్యానంలోన నిరంజన ధరుడు |

రేయి గడిచి ప్రభాత మాయెను బాలరవి, తన మోమును చూపెను ||

ప్రాత:పక్షీ కోయిల గానము, ధ్యానము వదలగ లేచెను సాధువు |

ప్రాత:కృత్యము లాచరించెను, అనుకోని ఆకలి అప్పుడె తోచెను ||

నేనెక్కడికీ వెళ్ళబోను, ఇచ్చోటనె కూర్చొని ఇపుడె తింటాను |

అవసర మెవరికొ వారే వత్తురు, సృష్టికర్తయే స్వయముగ తెచ్చును ||

ఇటుల మనంబున తలచి నంతనే, అచ్చటి కొచ్చిరి ఇద్దరు రైతులు |

తల పై పాగాలను ధరియించి, రెండు చేతులా అన్న పానముల ||

పలికిరి బ్రతుకే సఫలమాయెనని, అర్ఘ్యము గైకొను మా స్వామియని |

పలికెను సాధువు సాగండి ముందుకు, మీ వాడెవరో అతడికె పెట్టుడు ||

అన్నారు రైతులు మిమ్మే గంటిమి, రేతిరి కలలో మార్గము గంటిమి |

లేరు మాకెవరు వేరొక సాధువు, పల్లెకొచ్చి మా పూజలందుడీ ||

ఆశారాం జీ మనమున తలచె, నిరాకారె తనకాధారమని |

పానీయం గ్రోలి కొన్ని పండ్లు తిని, నదీ తటిని పరుగిడెను జోగి ||

ఒకనాడు సాబర్‌మతి తీరానికి వచ్చెను, ఋషుల భూమిగా స్పందన పొందెను |

వెలసెను మోక్ష కుటీర మక్కడ పుణ్యక్షేత్రమయె సంతు రాకతో ||

**హరి ఓం, హరి ఓం, హరి ఓం, హరి ఓం,హరి ఓం, హరి ఓం, హరి ఓం, హరి ఓం**

**అహ్మమదాబాద్ గుజరాత్ లో ఉందొక మొటేర గ్రామం |**

**బ్రహ్మనిష్ఠ శ్రీ సాధువు వెలసిన పావన ధామం ||**

**ఆత్మానందమున తేలుచు ఆడును వేదాంత క్రీడ |**

**భక్తి, యోగ, జ్ఞానముల మేళవించు సద్గురువు ||**

**సాధిక స్త్రీలకు వేరుగా ఆశ్రమం నారీ ఉత్థానం |**

**నారిశక్తి జాగృతము సదా దేని సాటి ఇల లేదొ ||**

వటవృక్షంపై దృష్టి నిలిపిరి, కురిపించిరి తమ కరుణావృష్టిని |

దీని ప్రదక్షిణ చేసిన వారికి, అనుకున్నవి నెరవేరుతాయని ||

గురుసన్నిధిలో సకలం సాధ్యం, శ్రద్ధతో వికసిస్తుంది జీవితం ||

బ్రహ్మజ్ఞానీ మహిమ అపారం, శరణుకు చేరిన వారిదె భాగ్యం |

గ్యాసు లీకెన మారణకాండతో, వణికెను భోపాల్ నగరమప్పుడు |

విషపు గాలి అంతట వ్యాపించగ, వేలాదిగా ప్రాణాలు కోల్పోయిరి ||

ఆశారాం జీ భక్తులు మాత్రం, అందరు కుశలం సద్గురువే రక్ష |

గురు మంత్రం నిత్యం జపించువారు, అకాలమృత్యువు భారిన పడరు ||

ఘోర సునామీ వెల్లువెత్తగా, వరదలతో భూకంపం వచ్చెను |

ఎప్పుడు ఎక్కడ ఆపదొచ్చినా, గురువర్యులు తమ సేవలనంపిరి ||

ఆశలన్నిటికి రాములు వారు, పిలవబడుతారు ప్రియ బాపూగా |

బాపూజీ యోగి బ్రహ్మవేత్త వారి కృపకోరి వచ్చిన నేత ||

అటల్ జీ ఆశీస్సులు పొంది, ప్రధానమంత్రి పదవిని పొందిరి |

ఆపత్కాలాన తిరిగి అర్థించి, పూర్తికాలం పదవిని గడిపిరి ||

హిందూ, ముస్లిం, సిక్కు, క్రైస్తవుల, అందరి మేలును కోరును బాపూ |

ఎందరికో సన్మార్గము చూపిరి, పరమానందం వర్షింప చేసిరి ||

**హరి ఓం, హరి ఓం, హరి ఓం, హరి ఓం, హరి ఓం, హరి ఓం, హరి ఓం, హరి ఓం**

**గురు నిందకుల కలయికతో సకలం సర్వనాశనం |**

**గురునిందను విన్నా, చేసినా, తప్పదులే యమపాశం ||**

**గురువు ఆజ్ఞలను పాటిస్తూ, అన్య భావనల( విడిచి |**

**బ్రహ్మజ్ఞానమే లక్ష్యంగా ఉండే శిష్యుడె ధన్యుడు ||**

**గురు మంత్రాన్నే జపియిస్తూ, ప్రతి నిత్యము ధ్యానము చేస్తూ|**

**గురుసేవలో నిమగ్నులైతే తప్పక కలుగును విజయం ||**

అద్భుతమైనది గోద్రాఘటన, ప్రపంచమంతా నివ్వెరపడింది |

ఆశారాంజీ ఉన్న హెలికాప్టర్, కూలింది గోద్రా ధరిత్రి పైన ||

ముక్కలైన దాని విడి భాగాలు, ఆకాశానికి ఎగిరిపడ్డాయి |

వేలాదిమంది చుట్టూవున్నా, ఎలాంటి గాయం కాలేదెవరికి ||

ట్యాంకు పగిలి పెట్రోల్ నిప్పంటుకున్నా స్వయంగానే శాంతించింది |

ఇలాంటిది జరిగి ఇప్పటిదాకా, క్షేమంగా బయట పడలేదెవ్వరు ||

బాపూజీ వెంటనె మండపం చేరి, నృత్యం చేస్తే హర్షించి రందరు |

ఎన్నడు ఎరుగని అద్భుతాన్ని, చూసిరందరు తమ ఇండ్ల నుండే ||

**హరి ఓం, హరి ఓం, హరి ఓం, హరి ఓం,హరి ఓం, హరి ఓం, హరి ఓం, హరి ఓం**

**ఎందరెందరో పొగిడిరి కోట్లాది అభినందించిరి |**

**పదిసెకెన్ల ప్రమాదమే, కాని జరిగింది మహా అద్భుతం ||**

**మహాకాలునికి కాలుడే, చేసె వేలాది ప్రణామాల్ |**

**సర్వసమర్థుడు సద్గురువు, సమర్థమైంది ప్రభునామం ||**

బాలురు వృద్ధులు నారీ నరులు, పొందెద రందరు గొప్ప ప్రేరణ |

ఒక్కసారి దర్శించిన చాలును, శాంతి అనుభవం తప్పక కలుగును ||

నిత్యము కొత్త ప్రయోగము నేర్పును, నాదాను సంధానము తెలుపును |

నాభి నుండియే ఓం పలికించును, హృదయం నుండియె రామ్ పలికించును ||

సామాన్య ధ్యానము చేసేవారిని, ధ్యానపు లోతుల చేరుస్తారు |

నేర్పును నిర్భయ యోగ మందరికి, ఆత్మోన్నతి కలిగించు నెల్లరికి ॥

లక్షలాదికి వ్యాధుల మాన్పెను, కోట్లాదిమందికి శోకము బాపెను |

అమృత మయమగు ప్రసాదమిచ్చు, భక్తుల రోగ శోకాల హరించు ॥

గురూపదేశము పొందినవారు, గురు అమృతమును గ్రోలుట తథ్యము |

యోగ క్షేమాలు చూస్తారు వారివి, తాపత్రయము దహింపదు వారిని ॥

ధర్మ కామార్థ మోక్షాల పొందుదురు, ఆపద వ్యాధుల బారిన పడరు |

రక్షణ పొందుదు రందరు శిష్యులు, సర్వవ్యాప్త సద్గురువే కాపాడును॥

నిజముగ గురువే దీన దయాళువు, సహజము గానే ధన్యుల జేయును |

అందరి జోలెలు నిండ వలయునని, ఆత్మదర్శనం పొంద వలయునని ॥

నూటయ్యెనిమిది మార్లు పఠించిన, నెరవేరును తమ కోరికలన్నీ |

చింతలు బాధలు నిరాశ లుండవు, ఫలిస్తాయి అభిలాషలన్ని ||

**హరి ఓం, హరి ఓం, హరి ఓం, హరి ఓం, హరి ఓం, హరి ఓం, హరి ఓం, హరి ఓం**

**అభయ వరదాత సద్గురువు, పరమ భక్త కృపాళువు |**

**నిశ్చల ప్రేమతో స్మరించితే, తరింపజేయును వారిని ॥**

**మనసులోన నీ నామమే అధరాన నీ మధురగానం |**

**రవ్వంతైనను చాలును, నీ చరణ ప్రీతియే మేలు ||**